ఇంటర్ పరీక్షకు 475మంది గైర్హాజరు

ఖలీల్‌వాడి, మార్చి 18: జిల్లాలో మంగళవారం నిర్వహించిన ఇంటర్ రెండో సంవత్సరం ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలకు 475మంది గైర్హాజరు అయ్యారని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. మొత్తం 16,766మందికి 16,291మంది విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు.

పీజీ పరీక్షలు ప్రారంభం

డిచ్‌పల్లి, మార్చి 18: పీజీ ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం మూడో సెమిస్టర్ పరీక్షలు తెలంగాణ యూనివర్సిటీలోని న్యాయ కళాశాలలో మంగళవారం ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాన్ని టీయూ వీసీ యాదగిరిరావు తనిఖీ చేశారు. పరీక్షకు మొత్తం 42మందికి 33మంది హాజరు కాగా.. తొమ్మిది మంది గైర్హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. తనిఖీలో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నరాణి, వైస్‌ప్రిన్సిపాల్ టి.సంపత్ ఉన్నారు.

ఎస్సీ ఏసీపీ శ్రీనివాస్‌రావుకు ఉద్యోగోన్నతి

వినాయక్‌నగర్, మార్చి 18: నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని స్పెషల్ బ్రాంచ్(ఎస్సీ)లో ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న ఎస్.శ్రీనివాస్‌రావుకు అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ లభించింది. ఈ మేరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు నుంచి మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయనను డీజీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

దూస్‌గావ్ సబ్ స్టేషన్‌లో ఫీడర్ బిగింపు

ఫీడర్‌ను ప్రారంభిస్తున్న డీఈ ఉత్తమ్‌జాడే

డిచ్‌పల్లి, మార్చి 18: మండలంలోని దూస్‌గాంలో ఉన్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన బ్రేకర్‌ను డీఈ ఉత్తమ్‌జాడే మంగళవారం ప్రారంభించారు. సుమారు పది లక్షలతో నడిమితండా ఏజీఎల్ ఫీడర్‌కు బ్రేకర్ ఏర్పాటు చేసి ప్రారంభించామని, దీంతో వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని డీఈ తెలిపారు. కార్యక్రమంలో ఏడీ శ్రీనివాస్, ఏఈ గంగారాం, లైన్‌మెన్లు స్వామిదాస్, రవీందర్, నరేశ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

వార సంతలో హెచ్ఐవీ పరీక్షలు

రుద్రూర్, మార్చి 18: మిషన్-95 కార్యక్రమంలో భాగంగా వర్ని మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వార సంతలో పలువురికి హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించారు. ఐసీటీఎస్ కౌన్సెలర్ రమేశ్ ఆధ్వర్యంలో పరీక్షించారు. కార్యక్రమంలో స్నేహా సొసైటీ సభ్యురాలు రాణి, ల్యాబ్ టెక్నిషియన్ అన్విత, వైఆర్‌జేకే లింక్ వర్కర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో ఆరోగ్య శిబిరం

సారంగాపూర్, మార్చి 18: నగరపాలక సంస్థ పరిధిలోని ఒకటో డివిజన్ ఖానాపూర్‌లో మంగళవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. సన్‌రైజ్ దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో డాక్టర్ రోస్లీ రోగులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. షుగర్, బీపీ పరీక్షలు చేశారు. డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొర్వ రాజేంద్రప్రసాద్ కోరిక మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, పవన్, శశికళ, నాయకులు నరేశ్, ప్రశాంత్, నర్సారెడ్డి, భూశన్న, రాజలింగం, సతీశ్, గంగాధర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా బీడీలు చేయడంపై పోటీ

ధర్పల్లి, మార్చి 18: మండల కేంద్రంలోని బీడీ కార్మికులకు వేగంగా బీడీలు చేయడంపై మంగళవారం పోటీలు నిర్వహించారు. భగత్‌సింగ్ స్మారక క్రీడా పోటీల సందర్భంగా నిర్వహించిన ఈ పోటీల్లో పది నిమిషాల్లో ఎవరు ఎక్కువ బీడీలు చుడుతారో వారికి బహుమతులు అందజేసినట్లు సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ భీమ్‌గల్ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య తెలిపారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వేముల పద్మ, యువజన మండల అధ్యక్షుడు ఎం. సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

రుణాల పంపిణీ లక్ష్యాన్ని పూర్తిచేయాలి

బ్యాంకర్లతో అదనపు కలెక్టర్ అంకిత్

బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్, అధికారులు

కంఠేశ్వర్, మార్చి 18: ఆయా రంగాలకు రుణాల పంపిణీ లక్ష్యాన్ని పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ బ్యాంకర్లకు సూచించారు. పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం జిల్లాస్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం నిర్వహించారు. ఆయా బ్యాంకుల వారీగా పంపిణీ చేసిన రుణాల వివరాలు తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ.. వంద శాతం లక్ష్యాన్ని సాధించాలన్నారు. గ్రామీణ ప్రజలకు బ్యాంకు సేవలు సమర్థవంతంగా అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు అర్హత కలిగిన రైస్‌మిల్లర్లకు వెంటనే బ్యాంకు గ్యారెంటీలను మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలన్నారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న గ్రామీణ యువత యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు చొరవ చూపాలన్నారు. అనంతరం బ్రోచర్లను ఆవిష్కరించారు. సమావేశంలో ఆర్‌బీఐ ఎల్‌డీవో పృథ్వీ, డీఆర్డీవో సాయాగౌడ్, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ అశోక్ చవాన్, నాబార్డు ఏజీఎం ప్రవీణ్‌కుమార్, మెప్మా పీడీ రాజేందర్, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత పోరాటంతోనే రెండు వేర్వేరు బిల్లులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అవంతిరావు

ఖలీల్‌వాడి, మార్చి 18: జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాట ఫలితంగానే బీసీలకు రాజకీయ విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో రెండు వేర్వేరు బిల్లులను ప్రవేశ పెట్టిందని జాగృతి నాయకులు అవంతిరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీల కోసం ఎమ్మెల్సీ కవిత చేసిన ఉద్యమానికి ప్రభుత్వం తలొగ్గిందని, అందుకు ఎమ్మెల్సీ కవితకు ధన్యవాదాలు తెలిపారు. ఇది తెలంగాణ జాగృతి సాధించిన మరో గొప్ప విజయమని పేర్కొన్నారు. కేవలం బిల్లు ప్రవేశపెట్టి చేతులు దులుపుకోకుండా, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలయ్యే వరకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని తెలిపారు. రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలయ్యే వరకు బీసీల పక్షాన జాగృతి ఉద్యమం కొనసాగుతుందని పేర్కొన్నారు.

42మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు

వినాయక్‌నగర్, మార్చి 18: సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాద్ డివిజన్‌లోని అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిట్లు ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 42మందిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వారిని నిజామాబాద్ మార్నింగ్ కోర్టు స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట మంగళవారం హాజరు పర్చినట్లు తెలిపారు. ఆరుగురికి రెండు రోజులు, ముగ్గురికి ఒక రోజు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని పేర్కొన్నారు. మరో 33మందికి జరిమానా విధించినట్లు తెలిపారు.

వైద్య సేవల డిజిటలైజేషన్‌పై శిక్షణ

ఖలీల్‌వాడి, మార్చి 18: జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు డిజిటలైజేషన్ చేయడంపై నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో రాజశ్రీ మాట్లాడుతూ.. ఓపీ రిజిస్ట్రేషన్, మెడికల్ ఆఫీసర్ ఓపీ, ల్యాబ్ టెక్నిషియన్, ఫార్మాసిస్టు సేవలను నూతన డిజిటలైజేషన్ కార్యక్రమంలో భాగంగా ఈ-హెచ్ఎంఐఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సపోర్టు ఇంజినీర్ పృథ్విక, డీడీఎం నారాయణ, శ్రీనివాస్, సంపత్, ఆయా పీహెచ్‌సీల డీఈవోలు, ఎల్డీ కంప్యూటర్ ఆపరేటర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఐటీ సంబంధిత వ్యక్తులు పాల్గొన్నారు.

రూ.రెండు లక్షల వరకు రైతు రుణాలు మాఫీ చేయాలి

మోస్రా (చందూర్), మార్చి 18: ప్రభుత్వం రైతులకు రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని సొసైటీ పాలకవర్గ సభ్యులు తీర్మానించారు. మోస్రా మండలంలోని చింతకుంట సొసైటీ జనరల్ బాడీ సమావేశం సొసైటీ చైర్మన్ గుడిపల్లి గంగారెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు క్వింటాలుకు రూ.500 బోనస్ కల్పించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ గంగారెడ్డి మాట్లాడుతూ.. రైతులు సకాలంలో రుణాలు చెల్లించి, వడ్డీ రాయితీ పొందాలని సూచించారు. సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

వారం రోజుల్లో అంగన్‌వాడీ భవనం అప్పగిస్తాం

పొతంగల్, మార్చి 18: మండల కేంద్రలోని బీసీ కాలనీలో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవన అసంపూర్తి పనులను త్వరగా పూర్తిచేయించి, వారం రోజుల్లో అప్పగిస్తామని తహసీల్దార్ గంగాధర్ తెలిపారు. 'అద్దె భవనాల్లో అంగన్‌వాడీలు' అనే శీర్షికతో నమస్తే తెలంగాణ దినపత్రిలో సోమవారం ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. ఈమేరకు తహసీల్దార్ గంగాధర్ ఒడ్డెర కాలనీలోని అద్దె భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. అంగన్‌వాడీ టీచర్, చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం బీసీ కాలనీలో నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన నమస్తే తెలంగాణతో మాట్లాడుతూ.. వారం రోజుల్లో భవన నిర్మాణ పనులు పూర్తిచేయించి, అంగన్‌వాడీ నిర్వాహకులకు అప్పగిస్తామని చెప్పారు. ఆయనవెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

వర్గీకరణ అడ్డుకోలేకపోయిన ప్రజా ప్రతినిధులు

ఖలీల్‌వాడి, మార్చి 18: రాష్ట్రంలోని ఎస్సీ రిజర్వుడ్ స్థానాల్లో గెలుపొందిన ఎమ్మెల్యేలు ఎస్సీ రిజర్వేషన్లను అడ్డుకోలేకపోయారని మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో-కన్వీనర్ ఎడ్ల నాగరాజు అన్నారు. నిజామాబాద్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రిజర్వేషన్ బిల్లు పాస్ కావడం మాలలందరికీ చీకటి రోజు అన్నారు. ఎస్సీ జనాభా ప్రాతిపదికన 18 శాతం రిజర్వేషన్ సాధించడం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు.

కొత్తపల్లిలో వరి కోతలు షురూ

కోటగిరి, మార్చి 18: మండలంలో రైతులు సాగుచేసిన వరి కోతకు వచ్చింది. మండలంలోని దేవునిగుట్ట తండాతోపాటు పలు గ్రామాల్లో మంగళవారం కోతలు ప్రారంభించారు. ఇప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

ఇండ్ల నిర్మాణం త్వరగా ప్రారంభించాలి:కలెక్టర్

ఎడపల్లి, మార్చి 18: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టేలా చూడాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. జైతాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజురయ్యాయని ఆరా తీశారు. 125 మందికి ఇండ్లు మంజూరు కాగా 25 ఇండ్లు నిర్మాణ పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మిగతా లబ్ధిదారులు పనులు ప్రారంభించేలా కృషి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ దన్వాల్. ఎంపీడీవో శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

అన్ని రంగాల్లో ముందుండాలి

మాట్లాడుతున్న డీఈవో అశోక్ కుమార్

ఏర్గట్ల, మార్చి 18: పీఎంశ్రీ పథకంలో భాగంగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఈవో అశోక్ కుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంఈవో అనంద్‌రావు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం కృష్ణాచారి పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ ముందస్తు అరెస్టు

పోలీసుస్టేషన్‌లో ఎజాజ్‌ఖాన్

రుద్రూర్, మార్చి 18: బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆరినేటర్ ఎజాజ్‌ఖాన్‌ను వర్ని పోలీసులు మంగళవారం ఉదయం అరెస్టు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు, నిరసనలు తెలుపకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్వీ మంగళవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో ఎజాజ్‌ఖాన్‌ను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీష్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు నడుపలేరన్నారు.

75 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

వినాయక్‌నగర్, మార్చి 18: నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు మంగళవారం మధ్యాహ్నం నగరంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ బృందం దాడులు నిర్వహించింది. ఈ దాడిలో మిర్చి కౌంపౌండ్ ఏరియాలో ఓ బొలెరో వాహనంలో 75 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. వాహనంతోపాటు బియ్యం స్వాధీనం చేసుకొని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. దాడిలో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐ అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

'కేంద్రం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి'

కోటగిరి, మార్చి 18: వక్ఫ్ బోర్డు వి షయంలో కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మైనార్టీలు కోరారు. ఈ మేరకు కోటగిరిలో మంగళవారం ర్యాలీ తీసి, తహసీల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డును కేంద్ర ప్రభుత్వం తన పరిధిలోకి తీసుకోవాలనే నిర్ణయాన్ని మైనార్టీలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వహీదద్, ఖలీల్, అబ్దుల్, అయ్యూబ్, అజార్, వాజీద్, లాయక్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

బినోలా పీఎచ్‌సీలో ఎంఎల్‌హెచ్‌పీలపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న డీఎంఎచ్‌వో రాజశ్రీ

నవీపేట, మార్చి 18: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంఎల్‌హెచ్‌పీ (మండల్ లెవల్ హెల్త్ ప్రొవైడర్)లపై జిల్లా వైద్యాధికారి రాజశ్రీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని బినోలా పీఎచ్‌సీని తనిఖీ చేశారు. ఇద్దరే స్టాఫ్ నర్సులు అందుబాటులో ఉండడంతో మిగతా సిబ్బంది ఎక్కడికెళ్లారని ప్రశ్నించారు. డెలివరీలు ఎందుకు చేయడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వ దవాఖానలోనే డెలివరీలు చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలని సూచించారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. మండలంలో తొమ్మిది మంది ఎంఎల్‌హెచ్‌పీలు ఉన్నారని పేర్కొన్నారు. వీరు సమయ పాలన పాటించి వోపీ చూడాలని చెప్పారు. ఆమె వెంట సీసీ నాగరాజు, వైద్య సిబ్బంది ఉన్నారు.

బస్తీ దవాఖాన తనిఖీ

ఆర్మూర్‌టౌన్, మార్చి18: పట్టణంలోని బస్తీ దవాఖానను మంగళవారం డీఎంహెచ్‌వో రాజశ్రీ తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. దవఖానాకు వచ్చే రోగులకు ప్రైవేట్ దవాఖానలకు దీటుగా వైద్యం అందించాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.

'ఒత్తిడికి లోనుకావొద్దు'

ఆర్మూర్‌టౌన్, మార్చి18: పట్టణంలోని జడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో విద్యార్థులకు డీహెచ్ఈ స్వామి అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకావొద్దని సూచించారు. ఆయన వెంట హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, ఉపాధ్యాయులు ఉన్నారు.

వేల్పూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి. హెచ్ఎం రాజన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. - వేల్పూర్, మార్చి 18

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Bheemgal Branch, Dist. Nizamabad** agreed to accord Loan to **Borrower: Mohammad Samad Khan** S/o. Md.Habeeb Khan, Age 35 Yrs, Occ: Business, R/o. H.No.5-61/1, Mendora (V), Bheemgal (M), Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.. Hence this notice

SCHEDULE PROPERTY

The Open Place of House bearing G.P.No.4-84/2/B for residential purpose only in situated at Babapur Vilage, Bheemgal Mandal, Dist. Nizamabad, within the limits of Regn.Sub Dist. Bheemgal, Regn.Dist. Nizamabad, Grama Sachivalayam: Babapur, M.P.P Bheemgal, Z.P.P. Nizamabad

Admeasuring total site Area : = 55'-0" x 33'-7"=1847.08 Sq.Fts or 205.23 Sq.Yds or 171.59 Sq.Mtrs

Bounded as below: North: G.P. Road, **South:** G.P.Road, **East:** House of Rajiya Begam H.No.4-84/2/B **West:** House of Badar

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad** agreed to accord Loan to **Borrower: Minupoori Madhava Reddy S/o.** Minupoori Jaya Ram Reddy, Age 48 Yrs, Occ: Business, R/o. H.No.4-94/1, Ankapoor (V), Armoor (M), Nizamabad (Dist) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property..
Hence this notice

SCHEDULE OF PROPERTY

The R.C.C.Roofed Residential House bearing G.P.No.4-130/1 admeasuring total site area 2073.12 Sq.Fts or 230.34 Sq.Yds or 192.59 Sq.Mtrs and RCC Roofed Built up area 270.00 Sq.Fts situated at Ankapoor Village of Armoor Mandal, Gram Panchayat Ankapoor, Mandal Parishad Armoor, District and Zilla Parishad: Nizamabad, Registration District Nizamabad and Registration Sub District Nizamabad and Registration Sub District Armoor Assessment No. 320918700555

Bounded as below: North: Open Place of others, **South:** Internal road, **East:** Internal Road, **West:** Open Place of others

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

మాక్లూర్, మార్చి18: అనారోగ్యంతో బాధపడుతూ మనస్తాపానికి గురైన మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన ఒల్లెపు రాములు (40) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై లక్ష్మయ్య మంగళవారం తెలిపారు. ఎస్సై కథనం.. కొద్ది రోజులుగా రాములు కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. మంగళవారం ఉదయం గ్రామ శివారులోని పొలం గట్టుపై చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు గుర్తించారు. ఘటనా స్థలానికి పోలీసులు వెళ్లి పరిశీలించారు. భార్య సుగుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతుడికి ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు.

ఆర్థిక ఇబ్బందులు తాళ లేక మహిళ ..

నవీపేట, మార్చి 18: ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ మహిళ జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై వినయ్ పేర్కొన్నారు. ఎస్సై కథనం ప్రకారం.. లింగాపూర్ గ్రామానికి చెందిన టేకు లక్ష్మి(62)కి ముగ్గురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు టేకు లక్ష్మణ్ బతుకు దెరువు కోసం గల్ఫ్ వెళ్లాడు. రెండో కుమారుడు సాయిలు జగిత్యాల జిల్లా కోరుట్లలో కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మూడో కుమారుడు పోశెట్టి గ్రామంలో ఇల్లరికం వెళ్లాడు. వృద్ధురాలితోపాటు ఉన్న ఆమె భర్తకు వయస్సు మీద పడడంతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. దీంతో జీవితంపై విరక్తి చెందిన లక్ష్మి మంగళవారం పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించి మృతి చెందింది. చిన్న కుమారుడు పోశెట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

మద్యం మత్తులో ట్రాక్టర్ డ్రైవర్..

నవీపేట, మార్చి 18: తాగిన మత్తులో భార్యతో ఘర్షణ పడిన ఓ ట్రాక్టర్ డ్రైవర్ చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై వినయ్ ప్రకారం.. మండల కేంద్రంలోని ధర్యాపూర్‌కు చెందిన పుల్లింటి జ్యోతిశ్‌రావు(41)కు ఇద్దరు భార్యలు ఉండేవారు. మొదటి భార్యకు ఒక కూతురు కాగా గతేడాది మృతి చెందింది. రెండో భార్య పుల్లింటి ప్రేమలతకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. సోమవారం రాత్రి మద్యం తాగివచ్చి రెండో భార్య, పిల్లలతో జ్యోతిశ్‌రావు ఘర్షణ పడ్డాడు. దీంతో ప్రేమలత తన తమ్ముడి ఇంట్లో నిద్రించింది. దీంతో మనస్తాపానికి గురైన జ్యోతిశ్‌రావు ఆత్మహ్యకు పాల్పడ్డాడు. భార్య ప్రేమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఈద్గా మైదానం పరిశీలన

బోధన్, మార్చి 18: పట్టణ శివారులో నర్సి రోడ్డులో ఉన్న ఈద్గా మైదానాన్ని మంగళవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. త్వరలో రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించేందుకు మైదానంలో చేపట్టాల్సిన పనుల విషయమై అధికారులతో చర్చించారు. శక్కర్‌నగర్ చౌరస్తాలోని పైప్‌లైన్ లీకేజీలను సబ్ కలెక్టర్ పరిశీలించారు. లీకేజీలను అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, మున్సిపల్ ఇంజినీర్లు ఉన్నారు.

చేపల వలలో చిక్కుకొని వ్యక్తి మృతి

మోర్తాడ్, మార్చి18: భీమ్‌గల్ మండలం సిద్దాపల్లి గ్రామానికి చెందిన తోపారం బొర్రన్న (49) మంగళవారం సిద్దాపల్లి చెరువులో చేపలు పడుతుండగా వలలో చిక్కుకుని నీటమునిగి మృతి చెందాడు. ఎస్సై మహేశ్ కథనం ప్రకారం.. బొర్రన్న చేపలు పడుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఎప్పటిలాగే పందిరి నాగేశ్, తోపారం గంగాధర్‌తో కలిసి చేపల వేటకు చెరువుకు వెళ్లాడు. మధ్యాహ్నం చేపలుపడుతుండగా ప్రమాదవశాత్తు వలలో చిక్కుకుని నీటమునిగి మృతి చెందాడు. బొర్రన్న చెల్లెలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గంజాయి కేసుల